అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి బాధ్యత నాదే

- ప్రజలు మార్పుకోవడంతోనే కాంగ్రెస్ గెలుపు సాధ్యమైంది..
- ఎన్నికల్లో గెలుపోటములు ఉంటాయి.. పొంగిపోవద్దు.. కుంగిపోవద్దు..
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయమిచ్చి తర్వాత ప్రజా సమస్యలపై పోరాడుదాం
- బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గస్థాయి సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, డిసెంబర్ 20: అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గంలో ఓటమి బాధ్యత తనదేనని, ప్రజాతీర్పును హుందాగా స్వీకరిస్తున్నానని, ఎవరిని తప్పు పట్టడం లేదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలోని ఆయన స్వగృహంలో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గస్థాయి సమావేశంలో మాట్లాడారు. గెలుపోటములు పక్కపక్కన తలుపులు లాంటివని, ఎప్పుడు ఏ తలుపు మూసుకుంటుందో.. ఏ తలుపు తెరుచుకుంటుందో ప్రజల నిర్ణయమన్నారు. అంబేద్కర్, ఎన్టీఆర్, ఇందిరాగాంధీ కూడా ఎన్నికల్లో ఓడిపోయిన వారేనని, ఆయన విలువ కొంచెమైనా తగ్గలేదన్నారు. గెలిచినపుడు పొంగిపోవడం.. ఓడినపుడు కుంగిపోవడం తన తత్వంకాదన్నారు. హైదరాబాద్‌తోపాటు చుట్టుపక్కల జిల్లాల్లో ప్రజలదే పైచేయి అన్నారు. కానీ ఇతర జిల్లాల్లో అది సాధ్యం కాలేదన్నారు. ప్రజలు మార్పు కావాలని కోరుకుని కాంగ్రెస్ పార్టీని గెలిపించారన్నారు. ఉద్యమ నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ పెట్టిన రోజు అధికారమే పరమావధిగా భావించలేదన్నారు. ఒకరిద్దరి తప్పుల వల్ల బీఆర్ఎస్ అధికారం కోల్పోలేదని, ప్రజలు మార్పు కోరుకోవడం వల్లే ఓటమి పాలైందన్నారు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడటానికి కొన్ని రోజులు ఆగాలని, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొంత సమయం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి గత ప్రభుత్వంపై అభాండాలు వేసేందుకు శ్వేత పత్రాలు విడుదల చేస్తున్నదని మాజీ మంత్రి మండిపడ్డారు. ఆచరణ సాధ్యం కాని హామీలు, లేనిపోని డిక్లరేషన్లు ఇచ్చి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లకు మించి పరిపాలన చేయలేదన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం మహిళలకు పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోనే ఉచితం అమలు చేస్తున్నదని, అన్ని బస్సుల్లో ఉచితం చేస్తేనే పథకానికి సమగ్రత వస్తుందన్నారు. తాము అధికారంలోకి రాగానే రైతుల రుణాలను మాఫీ చేస్తానన్నారని, అధికారంలోకి వచ్చాక రుణమాఫీకి కొర్రీలు పెడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయడంలో, పార్టీకి పునః వైభవం తీసుకొచ్చే క్రతువులో నాయకులు, నేతలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సారథ్యంలో రాబోయే రోజుల్లో తాను ఉమ్మడి జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తానన్నారు. అన్ని నియోజకవర్గాలకు చెందిన నాయకులతో మాట్లాడతానన్నారు. ఓటమిని సవాల్‌గా తీసుకుని పనిచేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, పార్టీ నగర అధ్యక్షుడు నాగరాజు, రఘునాథపాలెం జడ్పీటీసీ ప్రియాంక, ఖమ్మం ఏఎంసీ చైర్మన్ దొరేపల్లి శ్వేత, నాయకులు కర్నాటి కృష్ణ, అర్జేసీ కృష్ణ, పలు డివిజన్ల కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి తుమ్మల స్వాగతం

రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలుకుతున్న మంత్రి తుమ్మల

ఖమ్మం, డిసెంబర్ 20: యాద్రాది భువనగిరి జిల్లాలోని భూదాన్ పోచంపల్లి సందర్శనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం స్వాగతం పాలికారు. హెలీప్యాడ్ వద్దకు వెళ్లి రాష్ట్రపతికి పుష్పగుచ్ఛం అందించి వెల్‌కం చెప్పారు. అనంతరం అక్కడే జరిగిన రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.

దత్తత ప్రక్రియ చట్ట ప్రకారమే జరగాలి: డీడబ్ల్యూవో

సమావేశంలో మాట్లాడుతున్న డీడబ్ల్యూవో సుమ

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 20: దత్తత ప్రక్రియ చట్ట ప్రకారమే జరగాలని జిల్లా స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ అధికారి (డీడబ్ల్యూవో) టీ.సుమ అన్నారు. ఇటీవల దత్తతకు దరఖాస్తు చేసుకున్న పలు కుటుంబాలతో జిల్లా బాలల పరిరక్షణ అధికారితో కలిసి ఖమ్మం బాలల సదనంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. దత్తతకు దరఖాస్తు చేసుకున్న నాటి నుంచి పిల్లలను దత్తత తీసుకునేంత వరకు చట్ట ప్రకారం జరిగే ప్రక్రియను వివరించారు. డీసీపీవో విష్ణువందన మాట్లాడుతూ.. దరఖాస్తుకు సంబంధించిన సందేహాలు, సలహాల కోసం జిల్లా సంక్షేమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

పువ్వాడ పుష్పవతికి మాజీ మంత్రి అజయ్ సంతాపం

నివాళులర్పిస్తున్న అజయ్ దంపతులు, మేయర్ దంపతులు

ఖమ్మం, డిసెంబర్ 20: పువ్వాడ కృష్ణ సతీమణి, తన పిన్ని పువ్వాడ పుష్పవతికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం తెలిపారు. పువ్వాడ పుష్పవతి ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులు ఖమ్మంలో బుధవారం దశదిన కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అజయ్ దంపతులు హాజరై పుష్పవతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకొల్లు నీరజ రాంబ్రహ్మం, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ తదితరులు ఉన్నారు.

స్మార్ట్‌కిడ్జ్‌లో ఇన్‌స్పైర్ ఎక్స్‌పోను ప్రారంభించిన డీఈవో

ప్రదర్శనలను పరిశీలిస్తున్న డీఈవో సోమశేఖరశర్మ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన ఇన్‌స్పైర్ ఎక్స్‌పోను డీఈవో సోమశేఖరశర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సృజనకు ఇలాంటి ఎక్స్‌పోలు దర్పణం పడుతుంటాయని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు విజ్ఞానపరంగా నిత్యం ప్రేరణ కల్పించాలని సూచించారు. కాగా, ఈ ఎక్స్‌పోలో విద్యార్థులు 200కు పైగా సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ఏపీవో నరుకుళ్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిజిక్స్, కెమిస్ట్రీ మెటీరియల్ ఆవిష్కరణ

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులు భౌతిక, రసాయనశాస్త్రాల పరీక్షల్లో అత్యధిక సంఖ్యలో ఉత్తీర్ణత సాధించేందుకు వీలుగా ముఖ్యమైన ప్రశ్నలను, అధిక సంఖ్యలో 10 జీపీఏ సాధించేందుకు వీలుగా రూపొందించిన మెటీరియల్‌ను డీఈవో సోమశేఖరశర్మ బుధవారం ఖమ్మంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరు మధు, వై.వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యాయుడు సమద్ పాల్గొన్నారు.

కృష్ణప్రసాద్ పాఠశాలలో డిజిటల్ తరగతులు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: నగరంలోని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను స్కూల్ చైర్‌పర్సన్ హృదయమీనన్‌తో కలిసి సీపీ విష్ణు ఎస్ వారియర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 1995లో ప్రారంభమైన ఈ పాఠశాల అంచెలంచెలుగా ఎదిగి కార్పొరేట్ స్థాయి పాఠశాలగా బలోపేతమైందని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను సీపీ అభినందించారు. ఏడీసీపీ కుమారస్వామి, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బయానబాబు, రామకృష్ణ, నాగేశ్వరరావు, కామరాజు, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐటీ సెక్రటరీకి ప్రతిష్ఠాత్మక అవార్డు

అవార్డు అందుకుంటున్న ఎస్‌బీఐటీ కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ధాత్రి

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 20: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జీ.ధాత్రికి తమిళనాడు ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఐసీటీ అకాడమీ ఉత్తమ ఎంటర్‌ప్రైజింగ్ ఎంటర్‌ప్రెన్యూర్ అవార్డును అందజేసింది. హైదరాబాద్‌లో బుధవారం జరిగిన ఐసీటీ అకాడమీ 55వ ఎడిషన్ బ్రిడ్జ్ 2023 సదస్సులో ఆమెకు ఈ అవార్డును ప్రదానం చేశారు. అవార్డు సాధించిన కరస్పాండెంట్ ధాత్రిని కళాశాల చైర్మన్ కృష్ణ, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఓటరునమోదుపై శిక్షణ

మాట్లాడుతున్న తహసీల్దార్ సాంబశివుడు

కల్లూరు, డిసెంబర్ 20 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓటరు నమోదు ప్రక్రియపై బూత్‌స్థాయి అధికారులకు బుధవారం శిక్షణా నిర్వహించారు. తహసీల్దార్ సాంబశివుడు మాట్లాడుతూ జనవరి నెలకు 18 ఏళ్లు నిండిన వారు నమోదు కార్యక్రమంలో చేర్పులు, మార్పులు, తీసివేతలకు గ్రామాల్లో బూత్‌స్థాయి వద్ద నమోదుకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో 63 మంది బూత్‌స్థాయి అధికారులు, శిక్షకులు బాబ్జి ప్రసాద్, సుదర్శన్ పాల్గొన్నారు.

గిరిజనులపై ఫారెస్టు అధికారుల దాడులు ఆపాలి

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 20 : గిరిజనులపై ఫారెస్టు అధికారులు దాడులు ఆపాలని, అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని, దీనిని వెంటనే ఆపాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ అన్నారు. చెరుకుపల్లి పంచాయతీ తుమ్మల నగర్‌లో 40 ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పోడు భూములు ఫారెస్టు అధికారులు ఆక్రమించి గిరిజనుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వారిపై దాడులు చేయడాన్ని సీపీఐ ఖండిస్తుందన్నారు. కార్యక్రమంలో తాటి వీరభద్రం, తాటి కుమారి, రాజు, రాజమ్మ, తాటి చిన్న వీరభద్రం, కుమారి, రాజులు, రాజమ్మ, గడ్డం లక్ష్మి, తిరుపతమ్మ, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో రైతు మృతి

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 20 : మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన పఠాన్ నాగుల్‌మీరా(45) రైతు తనకున్న అరెకరం భూమిలో చెరుకును సాగుచేశాడు. ఈ నెల 13న చెరుకుతోటలో ఉన్న చెత్తను తగలబెట్టేందుకు వెళ్లగా ఆ చెత్తను తొలగిస్తున్న క్రమంలో పాము కాటు వేసింది. అతన్ని గ్రామంలోని పీహెచ్‌సీకి తీసుకువెళ్లి అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సత్తుపల్లి తీసుకువచ్చారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నేటి నుంచి పత్తి కొనుగోలు ప్రారంభం

కారేపల్లి, డిసెంబర్ 20 : శ్రీలక్ష్మీ కోటెక్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రంలో గురువారం నుంచి పత్తికొనుగోలు ప్రారంభించనున్నట్లు ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎ.నరేశ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మామిడి రైతులకు అవగాహన

తల్లాడ, డిసెంబర్ 20 : మామిడితోటల సస్యరక్షణకు పలువురు ప్రతినిధులు బుధవారం మిట్టపల్లి, గాంధీనగర్‌తండా, తెలగవరం, ఓబులరావుబంజర, రంగంబంజర, రామానుజవరం గ్రామాల్లో పర్యటించి అవగాహన కల్పించారు. తేనెమంచు పురుగు నివారణకు డానిటోమ్స్ మందును 100 గ్రాముల్లో వెయ్యి లీటర్ల నీటిని కలిపి పిచికారీ చేయాలన్నారు. అధిక పూత రావడానికి, పూత నిలవడానికి ప్రొజిబ్ ఈసీ మందు 1000 లీటర్ల నీటికి 25 గ్రాముల మందు పిచికారీ చేయాలన్నారు. రైతులు ఈ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-2** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుంజ కావ్య**, W/o : **ఉపేందర్**, **వయస్సు** : 26 సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : యు.పి.హెచ్.కాలనీ, ఖానాపురం హవేలి, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తెదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నాక్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మం నగర మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలోని, ఖానాపురం హవేలి రెవిన్యూ సర్వే నెం. 340 మింజుమలె, ఖాళీ స్థలము, ప్లాటు నెం. 42 పార్టు, విస్తీర్ణం : 132.00 చ॥గజములు = 110-36 చ॥మీ॥, (Near H.No. 15-2-5/3/1a/A/1), **డాక్యుమెంట్ నెం. 4737/2023** గల స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు:** కొప్పెర రాములు గారి ఖాళీ స్థలం, **పడమర** : 40-0 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం. 42 పార్టు, **దక్షిణం** : ప్లాటు నెం. 41.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

యూడైస్ ఆధారంగానే పాఠశాలలకు అభివృద్ధి పనులు

జిల్లా సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ, భానుప్రకాశ్

చింతకాని సీఆర్పీలకు సూచనలిస్తున్న రామకృష్ణ, భానుప్రకాష్

చింతకాని, డిసెంబర్ 20: యూడైస్ ప్లస్ ఆధారంగానే పాఠశాలలకు నిధులు, అభివృద్ధి పనులు కేటాయించబడతాయని సమగ్రశిక్ష జిల్లా సెక్టోరియల్ అధికారులు రామకృష్ణ, భానుప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని పలు పాఠశాలలకు సంబంధించిన పాఠశాలలను బుధవారం యూడైస్ ప్లస్‌ను పరిశీలించి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం చింతకాని ఎమ్మార్సీలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్‌లకు యూడైస్ ప్లస్‌పై సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి సూచనలు ఇచ్చారు. సీఆర్పీలు బత్తుల తిరపయ్య, నిర్మల, గురవమ్మ, కృష్ణారావు, పద్మజ, మెస్సెంజర్ భిక్షం పాల్గొన్నారు.

జనవరి నుంచి కొత్త ఓటర్లకు అవకాశం

కూసుమంచి, డిసెంబర్ 20: జనవరి 1 నుంచి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించామని డీఎంఎల్‌టీ శ్రీరాం పేర్కొన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన బూత్ లెవల్ ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులు, 1500 మంది కంటే ఎక్కువగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూతులు వంటి వాటిని గుర్తించడం, ఇంకా పోలింగ్ కేంద్రాల్లో ఇబ్బందులపై ఆలోచించి సవరించుకోవాలని కోరారు. పాలేరు బాధ్యులు జగన్నాథం, తహసీల్దార్ సంపత్‌కుమార్, డీటీ శ్రీనివాస్, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

మండలంలో వ్యవసాయ అధికారుల క్షేత్ర పర్యటన

వైరారూరల్, డిసెంబర్ 20 : వైరా మండలం గొల్లపూడి, గోవిందాపురం, గన్నవరం గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల, వి.బాబురావు, వైరా ఏడీఏ, కెవికె శాస్త్రవేత్తలు రవి, ఫణిశ్రీ, జెస్సి సునీత, మండల వ్యవసాయ అధికారి ఎస్.పవన్‌కుమార్, ఏఈవోలు ఏ.వాసంతి, ఎం.రాజేశ్ బుధవారం వ్యవసాయ క్షేత్రాల్లో పర్యటించారు. రైతులకు పంటల నాణ్యత గురించి, నేచరల్ ఫార్మింగ్ గురించి వివరించారు. తెగులు వాటి నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. తాళ్లమడలో బాల బుచ్చయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయాలన్నారు. ఉపాధిహామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయాలనే ఆలోచన విరమించుకోవాలన్నారు. కార్యక్రమంలో జాజిరి శ్రీనివాస్, వేపులపాటి కుమారస్వామి, అయినంపూడి సనందన్‌రావు, కాకాని శ్రీనివాసరావు, కువ్వారపు లక్ష్మణరావు, హసావత్ కృష్ణ, బండి వేల్రాద్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను రక్షించుకుందాం

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 20 : సత్తుపల్లి సింగరేణి బొగ్గుబావుల వద్ద ఏరియాలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్‌మీటింగ్, గేట్ మీటింగ్‌లను ఏర్పాటు చేసి సీఐటీయూ జెండాను సింగరేణి ఎన్నికల్లో ఎగరేద్దామని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు పిలుపునిచ్చారు. బ్రాంచి కార్యదర్శి శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణకు అహర్నిశలు కృషిచేస్తున్న సీఐటీయూ యూనియన్‌ని గెలిపించాలని, సింగరేణి ప్రైవేటు పరంచేస్తున్న యూనియన్లను ఓడించేందుకు ప్రతి కార్మికుడు సిద్ధంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మొక్కజొన్న, మిరప పంటల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల క్షేత్ర పర్యటన

మిరప పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వైరారూరల్, డిసెంబర్20 : వైరా మండలం గొల్లపూడి, పాలడుగు గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం వైరా శాస్త్రవేత్తలు కె.విరకుమార్, జెస్సీ సునీత, ఫణిశ్రీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయనిర్మల మిరప, మొక్కజొన్న పంటలను సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా మిరపలో తెగులు, నల్ల తామర పురుగులు ఆశిస్తున్నట్లు గమనించారు. అదేవిధంగా మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశిస్తున్నట్లు గమనించారు. మిరప, మొక్కజొన్న పంటల్లో ఆశిస్తున్న పురుగులు, తెగుళ్ల గురించి రైతులకు కొన్ని సూచనలు చేశారు.

రామాలయాల్లో ధనుర్మాస పూజలు

మధిర, డిసెంబర్ 20: పట్టనంలోని రామాలయం, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం భక్తులు ధనుర్మాస పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

కొమ్మేపల్లి ఫారెస్టులో నక్షత్ర తాబేలు ప్రత్యక్షం

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 20 : పట్టణ శివారులోని కొమ్మేపల్లి ఫారెస్టులో అరుదైన నక్షత్ర తాబేలు బుధవారం ప్రత్యక్షమైంది. ఈ ప్రాంతంలో పనులు చేస్తుండగా మిషన్ శబ్దానికి పొదల్లో నుంచి బయటకు వచ్చిన నక్షత్ర తాబేలు ఎఫ్ఎస్‌వో నరసింహ గుర్తించి మళ్లీ అదే దట్టమైన అటవీప్రాంతంలో వదిలారు.

ఓటర్ జాబితాలపై బీఎల్‌వోలకు అవగాహన

తల్లాడ, డిసెంబర్ 20 : ఓటర్ లిస్ట్ తయారు చేసే విధానంపై తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ అవగాహన కల్పించారు. బుధవారం 57 మంది బీఎల్‌వోలకు మాస్టర్‌ట్రైనీ హరికిరణ్ వివిధ అంశాలపై తెలిపారు. కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ మయాంక్‌సింగ్ పర్యవేక్షించగా ఆర్ఐలు, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

రేపు పాలిటెక్నిక్ కళాశాలలో సృజన టెక్స్ట్

మధిరరూరల్, డిసెంబర్ 20: పాలిటెక్నిక్ విద్యార్థుల్లో పరిశోధనలపై ఆసక్తి, నైపుణ్యాలను పెంపొందించేందుకు సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్, మెకానికల్, మైనింగ్ విభాగాల్లో సృజన టెక్స్ట్‌ను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రాజ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇంట్లో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటమని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 92814527 62, 9515108830.
NT-314474

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

* I, **FAREENA** CHANGED MY NAME AS **MOHAMMAD FAREENA BAANU**, W/o. MOHAMMAD MAHEBOOB KHAN, R/o. H.No. 9-7-172/1, SANYASI BASTHI KOTHAGUDEM - 507 101. BK.DIST.
KMM-

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ఆకతాయిలకు అడ్డుకట్ట వేస్తాం..

ఘర్షణలు సృష్టిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
పాత బస్టాండ్ పోలీస్ అవుట్ పోస్ట్ ప్రారంభంలో ఏసీపీ

బస్టాండ్‌లో పోలీస్ అవుట్ పోస్టును ప్రారంభిస్తున్న ఏసీపీ హరికృష్ణ

మామిళ్లగూడెం, డిసెంబర్ 20: నిత్యం రద్దీగా ఉండే ఆర్టీసీ పాత బస్టాండ్ ప్రాంతంలో ఆకతాయిలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేసినట్లు ఖమ్మం ఏసీపీ హరికృష్ణ తెలిపారు. పాత బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన పోలీస్ అవుట్ పోస్టును బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పాత బస్టాండ్ ప్రాంతంలో ఆకతాయిలు నిత్యం మద్యం మత్తులో ఉంటూ వాగ్వాదాలు పడుతూ భౌతికదాడుల వరకూ వెళ్తున్నారని అన్నారు. అసాంఘిక కార్యాకలాపాలు జరుపుతున్నట్లు ఫిర్యాదు వస్తున్నాయని అన్నారు. వీటి నివారణ కోసం పోలీస్ అవుట్ పోస్టు ఏర్పాటు చేశామని అన్నారు. అయితే, ఇలాంటి ఘటనలను తాము ఉపేక్షించబోమని, నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి రోజూ వివిధ ప్రాంతాలకు వెళ్లేందుకు బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులను ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్‌